

## దోస్త్ ప్రక్రియ ద్వారా విద్యార్థులకు ప్రవేశాలు

నిర్మల్ కల్చరల్, మే 16 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పొందగోరే విద్యార్థులు దోస్త్ ప్రక్రియ ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ జే.భీమ్‌రావు అన్నారు. గురువారం నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి దోస్త్ సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే కళాశాలలోని సహాయక కేంద్రంలో పరిష్కరించుకోవాలన్నారు. మూడు విడతల్లో ప్రవేశాలు కల్పిస్తారన్నారు. మొదటి విడత ఈ నెల 6న ప్రారంభమయ్యాయని 29 వరకు అడ్మిషన్లు ఉంటాయన్నారు. రెండోవిడత జూన్ 6 నుంచి 13 వరకు, మూడో విడత 19 నుంచి 15 జూన్ వరకు ఉంటుందని, జూలై 8 నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. దోస్త్ కన్వీనర్ రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తగ్గిన ధాన్యం దిగుబడి



మార్కెట్‌లో యార్డులో తడిసిపోయిన ధాన్యాన్ని చూపుతున్న మహిళా రైతు (ఫైల్)

- ముగిసిన 2022-2023 ఖరీఫ్, రబీసీజన్ సీఎంఆర్ గడువు
- ఇంకా నిర్లక్ష్యంలోనే మిల్లర్లు
- జిల్లాలో వేగం పుంజుకోని ధాన్యం కొనుగోళ్లు
- జూన్ 10 వరకు కొనుగోలు గడువు పెంపునకు అవకాశాలు
- రైతును వెంటాడుతున్న అకాలవర్షాలు
- అధికారుల అంచనాలకు తగినట్లుగా రాని వరి పంట

నిర్మల్, మే 16 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత రబీసీజన్‌కు సంబంధించి ధాన్యం దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. మొదట వ్యవసాయాధికారులు 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. దీనికి అనుగుణంగా పంట ప్రణాళికలను సైతం రూపొందించి అమలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎఈఓలు, ఎఓలు సాగులెక్కలను ఖరారు చేశారు. అయితే అనూహ్యంగా వరిపంటను చీడపీడలు, పలు రకాల తెగుళ్ల వెంటాడాయి. దీంతో ధాన్యం దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. కనీసం ఎకరానికి 14 క్వింటాళ్ల ధాన్యం కూడా దిగుబడి వచ్చే అవకాశాలు లేవని స్వయంగా అధికారులే పేర్కొంటున్నారు. అయితే క్షేత్రస్థాయి పరిస్థితులను విశ్లేషించిన వ్యవసాయాధికారులు దిగుబడి అంచనాను గణనీయంగా తగ్గించారు. మొదట్లో 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రావచ్చని అంచనా వేసిన అధికారులు ప్రస్తుతం ఆ అంచనాలను పక్కన పెట్టి 1,45,730లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రావచ్చని కొత్తగా అంచనాలు వేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రస్తుత రబీసీజన్‌కు సంబంధించి రైతుల నుంచి 70,806 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 15,036 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి రూ.155 కోట్ల రూపాయలను రైతులకు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే కేవలం రూ.34 కోట్లను మాత్రమే అందించారని పేర్కొంటున్నారు. ఇంకా 121 కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సి ఉంది. అయితే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్న ధాన్యాన్ని అకాలవర్షాలు వెంటాడుతున్నాయి. మధ్యాహ్నం వరకు మండుటెండలు కొనసాగగా అకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు వచ్చి ఈదురుగాలలు, భారీ వర్షం బీభత్సం సృష్టిస్తోంది. దీంతో రైతులు నష్టపోతున్నారు. అయితే ప్రస్తుత రబీసీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జూన్ 10 వరకు పొడగించే అవకాశాలున్నాయని అంటున్నారు. కాగా 2023-2024 ఖరీఫ్‌సీజన్‌కు సంబంధించి 1,42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్ కోసం సేకరించి 69 రైస్‌మిల్లులకు అప్పగించారు. కాగా ఇప్పటి వరకు 90,653 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీఎంఆర్ కింద అప్పగించాల్సి ఉంది. అయితే నెలల గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు కేవలం 15,615 మెట్రిక్ టన్నులు సీయంఆర్ బియ్యాన్ని మాత్రమే అప్పగించారు. ఇంకా 80వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్‌ను సర్కారుకు అప్పగించాల్సి ఉంది. రైస్‌మిల్లర్లు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ తమ చేతివాటం ప్రదర్శనతో సర్కారు ఆదాయానికి గండి కొడుతున్నాయన్న ఆరోపణలున్నాయి.



తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన చేస్తున్న రైతులు (ఫైల్)

### గడువు ముగిసిన గత సీఎంఆర్‌ను విస్మరిస్తున్న మిల్లర్లు

ఇదిలా ఉండగా 2022-2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 1,68,177 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్ కోసం 34 రైస్‌మిల్లులకు అందించారు. దీనికి సంబంధించి రైస్‌మిల్లర్లు 1,13లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 95,150 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌ను అందించినప్పటికి మరో 17,858 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రైస్‌మిల్లర్లు సర్కారుకు అప్పజెప్పాలి. అయితే గత ఫిబ్రవరి 29నే ప్రభుత్వం సీఎంఆర్ బియ్యాన్ని మొత్తం అప్పగించేందుకు గడువు విధించింది. అయితే గడువులోగా సీఎంఆర్ బియ్యం అందించని రైస్‌మిల్లులపై 125శాతం పెనాల్టీని విధించాలని సైతం సర్కారు నిర్ణయించింది. అయితే ఏ ఒక్క రైస్‌మిల్లు కూడా సర్కారు హెచ్చరికలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి.

### ముగిసిన 2022-2023 రబీ సీఎంఆర్ గడువు

కాగా 2022-2023 రబీసీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని సర్కారుకు అప్పగించేందుకు మే 16తో గడువు ముగిసిపోయింది. ప్రభుత్వం ఇప్పటికే పలుసార్లు గడువును పెంచి పలు హెచ్చరికలతో మరోసారి గడువును పెంచాల్సి వచ్చింది. గడువులోగా బియ్యాన్ని అప్పగించనట్లయితే మిల్లర్లపై చర్యలు తప్పవంటూ కూడా కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్, అడిషనల్ కలెక్టర్ కిషోర్‌కుమార్‌లు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. మొత్తానికి రబీ సీజన్‌కు సంబంధించి 1,58,566 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 48 రైస్‌మిల్లులకు సీఎంఆర్ కోసం అప్పగించారు. అయితే ధాన్యం లెక్క ప్రకారం 1,06,831 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని 48 రైస్‌మిల్లులు సర్కారుకు అప్పగించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు కేవలం 6,121 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్‌ను అందజేశారు. ఇంకా 1,07 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంది. గతంలోనే గడువును చాలాసార్లు పెంచినప్పటికి మరోసారి ఈ గడువు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉండడంతో రైస్‌మిల్లర్లు మరింతగా ఇష్టారాజ్యంతో వ్యవహరించారన్న ఫిర్యాదులున్నాయి. ఈ నెల 15తో 2022-2023 రబీసీజన్‌కు సంబంంచి 1,07లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్ కోసం ఇవ్వాల్సి ఉంది. ఈ గడువు ముగిసినప్పటికీ ఇప్పటి వరకు మిల్లర్ల నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదన్న వాదనలున్నాయి.

### గణనీయంగా తగ్గిపోయిన దిగుబడి

2023-2024 రబీసీజన్‌కు సంబంధించి దిగుబడులు గణనీయంగా పడిపోవడం ఇటు రైతులను అటు వ్యవసాయాధికారులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ధాన్యానికి చీడపీడలు సోకడం, రకరకాల తెగుళ్ల చుట్టుముట్టడంతో దిగుబడులు పతనమైపోయాయి. ప్రస్తుతం ఎకరానికి 14 క్వింటాళ్ల ధాన్యం దిగుబడులు కూడా వచ్చే అవకాశం లేదంటున్నారు. కాగా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతులకు రూ.150 కోట్లను అందించాల్సి ఉండగా కేవలం రూ.34 కోట్లను చెల్లించి అధికారులు చేతులు దులుపుకున్నారంటున్నారు. మొదట్లో 2లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం దిగుబడులు రావచ్చని అధికారులు లెక్కలు కట్టినప్పటికి చివరకు 1,45లక్షల మెట్రిక్ టన్నులకు మాత్రమే దిగుబడులు పరిమితం కానున్నాయని వ్యవసాయాధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే తగ్గిన దిగుబడికి అనుగుణంగా రైస్‌మిల్లర్లకు సీఎంఆర్ కోసం ధాన్యాన్ని కేటాయించారు. అయితే రైస్‌మిల్లర్లు మాత్రం పథకం ప్రకారం సిండికేట్‌గా ఏర్పడి గత 2022-2023 ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ బియ్యంను తిరిగి చెల్లించకుండా ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారంటున్నారు. గతంలో పలుసార్లు గడువు పెంచినప్పటికీ మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన గడువును బేఖాతరు చేశారంటున్నారు. మొత్తానికి ఈ సారి దిగుబడులు తగ్గిపోవడం, అకాల వర్షాలు అన్నదాతను వెంటాడుతుండడం, సీఎంఆర్ బియ్యాన్ని రైస్‌మిల్లర్లు పూర్తిస్థాయిలో తిరిగి ఇవ్వకపోవడం లాంటి వ్యవహారాలు అన్నదాతను కుంగదీస్తున్నాయంటున్నారు.

## వైభవంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

- 20 జంటలతో శాంతియాగం



ఆలయంలో ప్రత్యేకపూజలు చేస్తున్న గ్రామస్థులు

కుభీర్, మే 16 : మండల కేంద్రం కుభీర్‌లోని గ్రామ శివారులో గల అడెల్లి పోచమ్మ ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో పురోహితులు గణేష్‌మహారాజ్, ప్రమోద్ మహారాజ్, రాజుమహారాజ్, మధుకర్, నాగలింగం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 20 మంది జంటలతో శాంతియజ్ఞం చేశారు. ఈ ఖరీఫ్‌లో వర్షాలు అనుకూలంగా కురిసి రైతులకు పంట దిగుబడులు సంవృద్ధి రావాలని పూజలు చేసినట్లు పరోహితులు పేరొన్నారు. మహిళలు, గ్రామస్థులు మంగళహారలతులతో ప్రధాన వీధులగుండా శోభయాత్ర నిర్వహించి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వసతుల ఏర్పాటుకు గ్రామంలో చందాలు చేసి ఆలయ ప్రాంగణ, మండపం పునఃనిర్మాణం చేసి వసతులు కల్పించారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోగులబాబు, నాగలింగం, బంజ గంగారాం, గంగాధాస్, బోయిడి విఠల్, విజయ్‌కుమార్, డా. పెంటాజీ, వడ్నం దత్తాత్రి, మాజీ ఎంపీపీ సావల్ మల్లన్న, ప్యాట లక్ష్మణ్, సాతం రవికుమార్, సంగి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగమ్మ వార్షికోత్సవం



నల్లుర్తి నాగమ్మ ఆలయంలో యజ్ఞం చేస్తున్న భక్తులు

మామడ, మే 16 : మండలంలోని గ్రామ నాగదేవత ఆలయ రెండో వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అర్చకులు నాగార్జునచారి, గంగాధర్‌చారి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మహాయజ్ఞం నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేసి యజ్ఞం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సభ్యులు రాజేందర్, గణేష్, శ్రీనివాస్, శ్రీహరి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 7 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్

## ప్రవేశాల దరఖాస్తు చేసుకోవాలి

నిర్మల్ కల్చరల్, మే 16 : బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు ఎస్సీ విద్యార్థులు ఈ నెల 18 నుండి జూన్ 7 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. 1, 5 తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులు అర్హులని తెలిపారు. 1వ తరగతిలో 49, 5వ తరగతిలో 52 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ సకీమ్‌లో కుటుంబం నుండి ఒక విద్యార్థికి మాత్రమే అవకాశం ఉందన్నారు. లాటరీ పద్ధతిలో జూన్ 11న ఎంపిక ఉంటుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు సంబంధిత ఎస్సీ డెవలప్మెంట్ అధికారి కార్యాలయంలో జూన్ 7 సాయంత్రం 4లోగా సమర్పించాలన్నారు.

## గడువులోగా సీఎంఆర్ బియ్యం సరఫరా పూర్తి చేయాలి : కలెక్టర్



సమీక్షిస్తున్న కలెక్టర్



హాజరైన అధికారులు

నిర్మల్ కల్చరల్, మే 16 : కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం ఆయన ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్ సరఫరాపై సమీక్ష నిర్వహించారు. నిబంధనలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. మిల్లుల వారీగా లక్ష్యం పూర్తి చేసిన సరఫరా నిల్వ ఉన్న ధాన్యం వివరాలు ఆయన సమీక్షించారు. నిల్వ, సామర్థ్యం, అన్ లోడింగ్ తదితర అంశాలు రోజువారీ పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, డీఆర్‌వో భుజంగరావు, ఆర్డీవో రత్నకళ్యాణి, కోమల్‌రెడ్డి, సివిల్ సప్లై అధికారులు నందిత, శ్రీకళ, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన టీఎన్జీవోలు

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందున కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను టీఎన్జీవోల సంఘ నాయకులు గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి అభినందించారు. అధ్యక్షుడు ప్రభాకర్, శ్రీరామ్ శ్రీనివాస్, ఎస్. మోహన్ రెడ్డి, వెంకట రమణ, అరుణ్, శ్రీకాంత్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఆసుపత్రులపై

## మెడికల్ కౌన్సిల్ అధికారుల దాడులు

- నకిలీ డాక్టర్లు, హాస్పిటల్స్ గుర్తింపు
- పది మంది నకిలీ డాక్టర్లపై చర్యలు



నకిలీ డాక్టర్‌కు సంబంధించిన ఫేక్ సర్టిఫికెట్లను చూపుతున్న అధికారులు



ఓ ఆర్‌ఎంపీ నిర్వహిస్తున్న హాస్పిటల్‌ను తనిఖీ చేస్తున్న మెడికల్ కౌన్సిల్ అధికారులు

నిర్మల్, మే 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకేంద్రంలో గత కొంత కాలం నుంచి కొనసాగుతున్న నకిలీ డాక్టర్లు, బోగస్ హాస్పిటల్స్ వ్యవహారంకు సంబంధించిన గుట్టు రట్టయింది. నేషనల్ మెడికల్ కౌన్సిల్, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ అధికారులు మూడు బృందాలుగా విడిపోయి ఏకకాలంలో గురువారం జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌పై దాడులు చేపట్టారు. కొన్ని నకిలీ నర్సింగ్ హోమ్‌ల పైనే కాకుండా ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వహిస్తున్న హాస్పిటల్స్‌ను కూడా ఈ అధికారుల బృందాలు తనిఖీ చేశాయి. అయితే ఈ అధికారుల తనిఖీల్లో విస్తుపోయే అంశాలు వెలుగు చూశాయి. ఎలాంటి అర్హతలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా స్పెషలిస్ట్ డాక్టర్లుగా చెప్పుకుంటున్న పది మందిపై కేసులు నమోదు చేశారు. స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎథికల్ కమిటీ చైర్మన్ డాక్టర్ కిరణ్‌కుమార్‌తోట, ఎథికల్ కమిటీ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, ఎగ్గన్న, డాక్టర్ నరేష్‌కుమార్, తదితరులు ఈ దాడులను నిర్వహించారు. స్థానికంగా ఉన్న కావేరి కంటి హాస్పిటల్‌లో నిబంధనలకు విరుద్ధంగా వైద్యచికిత్సలు జరుపుతున్నారని అలాగే డీఎస్‌కే శ్రీవందన జనరల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో కూడా నిబంధనలను ఉల్లంఘించి వైద్య చికిత్సలు జరుపుతున్నారని ఎథికల్ కమిటీ చైర్మన్ డాక్టర్ కిరణ్‌కుమార్‌తోట, కమిటీ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ ఎగ్గన్న, డాక్టర్ నరేష్‌కుమార్‌లు తెలిపారు. కొంత మంది రష్యన్ ఎంబీబీఎస్ పేరిట ఎండీలుగా చలామణి అవుతున్నారని తెలిపారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు సైతం జనరల్ సర్జన్ పేరిట చికిత్సలు నిర్వహిస్తున్నారని అలాగే నిబంధనలను ఉల్లంఘిస్తూ మెడికల్ షాపులు, లేబరేటరీలను నిర్వహిస్తున్నారని వివరించారు. ఫేక్ సర్జన్స్, ఫేక్ ఆప్తమాలజిస్ట్, ఫేక్ డెర్మటాలజిస్ట్‌లను తాము గుర్తించామని చెప్పారు. ఈ నకిలీ వైద్యులు అమాయకమైన రోగులకు ప్రమాదకరమైన యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇంజక్షన్లు ఇస్తున్నట్లు తాము గుర్తించామన్నారు. అలాగే మరికొన్ని చోట్ల అబార్షన్ టాబ్లెట్స్ ఇస్తూ ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నకిలీవైద్యులు అందిస్తున్న తప్పుడు వైద్యం కారణంగా ప్రజా ఆరోగ్యవ్యవస్థ దెబ్బతింటుందని దీంతో పాటు అమాయకులు దీర్ఘకాలిక వ్యాధులు కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని వారు చెప్పారు. ఇక నుండి నేషనల్ మెడికల్ కౌన్సిల్ అలాగే తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిరంతర తనిఖీలు కొనసాగించి నకిలీ వైద్యులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో పది మంది నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోబోతున్నట్లు వెల్లడించారు. ప్రజలు కూడా నకిలీ వైద్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే నకిలీ డాక్టర్లు, హాస్పిటల్స్‌ల సమాచారాన్ని తమకు అందించాలని కోరారు.

## సంక్షిప్త సమాచారం

### జిల్లాలో ఉరుములతో కూడిన వర్షం

నిర్మల్, మే 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు మండలాల్లో గురువారం రాత్రి ఉరుములతో కూడిన వర్షం కురిసింది. దీంతో పలుచోట్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదివరకే పంట కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క చివరిదశకు చేరుకున్న వరి పొలాలకు సైతం ఈ వర్షం నష్టం కలిగించినట్లు రైతులు చెబుతున్నారు. ఇదివరకే కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలలో ప్రస్తుతం కురిసిన వర్షంతో నీరు చేరి మరో వారం రోజుల వరకు హార్వెస్టర్లు నడవలేని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తీవ్రమైన ఎండగా ఉన్న వాతావరణం సాయంత్రం వేళ ఒక్కసారిగా మేఘావృతమై చల్లబడింది. గత కొద్ది రోజులుగా జిల్లాలో ఇలాగే మిశ్రమమైన వాతావరణం నెలకొంటోంది.

### ముగిసిన సంస్కృతి వేసవి శిక్షణ శిబిరం



మాట్లాడుతున్న విభాగ్ కార్యదర్శి

నిర్మల్ కల్చరల్, మే 16 : శ్రీ సరస్వతి శిశుమందిర్ బాగులవాడ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంస్కృతి సమ్మర్‌క్యాంపు గురువారం ముగిసింది. డాక్టర్ యూ. కృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని అన్ని రంగాల్లో సంస్కృతిని కాపాడుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉద్బోధించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, సంస్కృత సంభాషణ, యోగాసనాలు, తదితర అంశాలు అలరించాయి. సంస్కృతి సంప్రదాయాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా అధ్యక్షుడు కిషన్, విభాగ్ కార్యదర్శి నాగాచారి, నూకల విజయ్‌కుమార్, సోలాపూర్ రాజేశ్వర్, ప్రధానాచార్యుడు కే. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

నిర్మల్ కల్చరల్, మే 16 : ఉద్యమకారులు, కవులు, కళాకారులు, క్రీడా కళాకారులు, మహిళలు ఏపీజే కలాం, పూలే, అంబేద్కర్ సేవారత్న అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని నిర్మల్ జిల్లా బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు తలారి రాజేశ్వర్ ఒక ప్రకటనలో కోరారు. ఎంపికైన వారికి జూన్ 10న పూణేలో నిర్వహించే బహుజన రైటర్స్ 4వ వెస్టర్న్ ఇండియా కాన్ఫరెన్స్‌లో అందజేస్తారని తెలిపారు. వివరాలకు 9505563910 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ఎంపిక ఉంటుందన్నారు.

రాహుల్ గెలుపు కోసం

### జిల్లా నేతల ప్రచారం

నిర్మల్ కల్చరల్, మే 16 : రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న రాయిబరేలి పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్మల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆయన గెలుపు కోసం గురువారం ప్రచారం చేశారు. సీనియర్ నాయకులు అల్లూరి మల్లారెడ్డి, గంగాధర్, పోతారెడ్డి, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా

## డీఎంఅండ్‌హెచ్‌వోను సస్పెండ్ చేయాలి

● ప్రజా ఆరోగ్య, వైద్య నిర్మల్ జిల్లా ఉద్యోగుల సంఘం డిమాండ్

నిర్మల్ అర్బన్, మే 16 : కామారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మణ్‌సింగ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే. కృష్ణమోహన్ గౌడ్, ఎస్.కన్నయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ.. వైద్యవృత్తిలో ఉంటూ మహిళా ఉద్యోగుల పట్ల నీచంగా ప్రవర్తించిన డీఎం అండ్ హెచ్‌వోను ఇంకా కొనసాగించడం సమంస జనం కాదన్నారు. కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న మహిళా వైద్యులను మానసికంగా వేధించడంతో పాటు అసభ్యకరంగా మాట్లాడడం వారి పట్ల అనుచితంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళా ఉద్యోగులను వేధించే అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత స్థాయి అధికారులు ఇంకా మీనమేషాలు లెక్కించకుండా వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కొంతకాలంగా మనోవేదనకు గురవుతున్న మహిళా వైద్యులు బయటకు చెప్పుకోలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని వారు పేర్కొన్నారు. కామారెడ్డి డీఎం అండ్ హెచ్‌వో వేధింపులు మరింత ఎక్కువ కావడంతో మహిళా వైద్యులు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్‌తో పాటు పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వెంటనే జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్ సింగ్‌ను విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మెడికల్ జాక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# డెంగీ నివారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

● నిర్మల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్



మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్


జాతీయ జాతీయ డెంగీ నివారణ ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ ధనరాజ్

నిర్మల్ చైన్‌గేట్, మే 16 : డెంగీ వ్యాధి పట్ల, నియంత్రణ, నివారణ చర్యల పట్ల, వ్యాధి లక్షణాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జాతీయ డెంగీ నివారణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజలందరూ కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమల అభివృద్ధిని అడ్డుకోవచ్చని తెలియజేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం 'డ్రైడే'గా పాటించి నీటి నిలువలను తొలగించాలని, పాత్రలను శుభ్రంగా కడిగి ఆరబెట్టి తిరిగి నీటిని నింపుకోవాలని కోరారు. అంతకుముందు జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమం నిర్వహణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారే రవీందర్, సబ్ యూనిట్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య విస్తరణ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దోమలను నివారించండి

## డెంగీ నుంచి రక్షణ పొందండి

● వైద్యాధికారి ప్రత్యూష

లక్ష్మణచాంద, మే 16 : దోమలను నివారించి డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ పొందాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి ప్రత్యూష గురువారం అన్నారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తన సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ వ్యాధి బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు హెచ్ఈవో శేషయ్య, ఏఎన్ఎంలు సుగుణ, ఆశా కార్యకర్తలు శారద, గంగామణి, తదితరులు ఉన్నారు.





సకాలంలో కడెం ప్రాజెక్టు

# మరమ్మతు పనులు పూర్తి చేయాలి

● జూన్ 1వ తేదీ లోపు ప్రాజెక్టును సిద్ధం చేయండి ● ఏజెన్సీ నిర్వాహకులకు నీటి పారుదల శాఖ సీఈ టి. శ్రీనివాస్ అల్టిమేటం
● కడెం ప్రాజెక్టును సందర్శించిన అధికారుల బృందం ● ప్రాజెక్టు వద్ద మరమ్మతు పనుల పరిశీలన


ప్రాజెక్టు మరమ్మతు పనుల నిర్వాహకులు స్వప్న ఏజెన్సీ యాజమాన్యంతో మాట్లాడుతున్న సీఈ శ్రీనివాస్


ప్రాజెక్టు వద్ద మరమ్మతు పనులను పరిశీలిస్తున్న అధికారుల బృందం

ఖానాపూర్, మే 16 : గత రెండేళ్లుగా వచ్చిన భారీ వరదలకు దెబ్బతిన్న కడెం ప్రాజెక్టు మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేయాలని నీటి పారుదల శాఖ సీఈ టి. శ్రీనివాస్ ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం జిల్లా అధికారుల బృందంతో కలిసి ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మరమ్మతు పనులను పరిశీలించారు. పనులను జూన్ 1వ తేదీ లోపు పూర్తి చేయాలని ప్రాజెక్టు మరమ్మతు పనులు నిర్వహిస్తున్న హైదరాబాద్‌కు చెందిన స్వప్న ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. వర్షాకాలం ఆరంభం కాకముందే మరమ్మతు పనుల నిర్వహణ పూర్తి కావాలన్నారు.

ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద నిర్వహి స్తున్న రోలర్స్, రబ్బర్ సీల్స్, కౌంటర్ వేట్స్ పనులను పరిశీలించారు. ఆయన వెంట నీటి పారుదల శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్‌రెడ్డి, ఈఈ విఠల్, డీఈలు భోజదాస్, నవీన్ వెంకటేశం, ఏఈలు రవికుమార్, సర్వరుద్దీన్, గణేష్, విఠల్, తదితరులున్నారు.





# రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ ఆందోళన


నిర్మల్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు


ఖానాపూర్ తెలంగాణ చౌక్‌లో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

నిర్మల్ కల్చరల్, మే 16 : రాష్ట్రప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము మాట్లాడుతూ... అకాలవర్షంతో ధాన్యం తడిసి నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితోనే రైతులు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన దొడ్డు బియ్యానికి 500ల రూపాయల మద్దతు ధర చెల్లించాలని కోరారు. హజ్ కమిటీ సభ్యుడు నజీరొద్దీన్, చంద్రశేఖర్‌గౌడ్, కృష్ణారెడ్డి, చిన్నారెడ్డి, సుదర్శన్, నహీం, అక్రమ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఖానాపూర్‌లో బీఆర్ఎస్ ఆందోళన

ఖానాపూర్, మే 16 : అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజ గంగన్న డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం ఆ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఖానాపూర్‌లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌక్‌లో నిర్మల్, ఖానాపూర్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తానన్న రూ. 2 లక్షల రుణమాఫీ ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరి పంటపై క్వింటాల్‌కు రూ. 500ల బోనస్ ఇస్తామని చెప్పి తాజాగా సన్న రకం పండించిన వారికే బోనస్ ఇస్తామని చెప్పడం ప్రభుత్వం మోసపూరిత వైఖరికి నిదర్శనమన్నారు. బేషరతుగా దొడ్డు రకం, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం కింద రైతులకు ఇస్తామని ప్రకటించిన ఎకరానికి రూ. 15 వేలను వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలన్నారు. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కల్వకుంట్ల నారాయణ, సర్కారం శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు, ఖానాపూర్ మాజీ ఉప సర్పంచ్ కారింగుల సుమన్, జిల్లా నాయకులు కొక్కుల ప్రదీప్, పుప్పాల రాజేందర్, పెద్ది నర్సయ్య, పెద్ది మల్లేష్, ఇర్ఫాన్ డానిష్, నాగేందర్ రావు, బలగం రమేష్, మధు, దివాకర్, గాజుల అజయ్, తదితరులున్నారు.

### రైతన్నల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం

భైంసా, మే 16 : దేశానికి వెన్నెముక అయిన రైతన్నల సంక్షేమం కోసం పార్టీ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు విలాస్ గాదేవార్ వెల్లడించారు. గురువారం అధిష్ఠానం ఆదేశాల మేరకు రైతన్నలు పండించిన అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భైంసాలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు.అధికంగా సాగు చేసే దొడ్డు రకం వడ్లకు బోనస్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తామని హామీనిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మార్చి కేవలం సన్న రకపు వడ్లకే బోనస్ అందిస్తామని పేర్కొనడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఎన్నికలు పూర్తయ్యాయనే ధోరణితోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బోనస్ ప్రకటింపులో మాట మార్చారని ఆరోపించారు. సన్నరకపు వడ్లతో పాటు దొడ్డు రకపు వడ్లకు బోనస్ ఇచ్చేంత వరకు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా భైంసా ఆర్డీవో కార్యాలయంలో దొడ్డు రకపు వడ్లకు కూడా రూ.500 బోనస్ అందించాలని డిమాండ్‌తో కూడిన వినతి పత్రం అందించారు. ఇందులో భైంసా డివిజన్ పార్టీ ప్రతినిధి రావుల పోశెట్టితో పాటు పలువురు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నాయి


భైంసా ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత





## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ముథోల్, మే 16 : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 133 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ సరఫరాలో శుక్రవారం అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

**భైంసా రూరల్** : మండలంలోని విద్యుత్ స్తంభాలు మరమ్మ తుల కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి రెండు గంటల వరకు కుభీర్, ముథోల్, తానూర్, భైంసా మండలాల్లో విద్యుత్ అంతరాయం నిలిపి వేయబడుతుందని డీఈ శ్రీనివాస్ తెలిపారు.

**కుంటాల** : కుంటాల మండలంలోని లింబా (కే), ఓలా సబ్‌స్టేషన్‌ల పరిధిలో శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ శివ ప్రసాద్ తెలిపారు.

## ఆదిలాబాద్ జిల్లా అధికారులు

| | | |
|---|---|---|
| కలెక్టర్ | డి.దివ్య | 9491053696 |
| ఎస్పీ | విష్ణు ఎస్ వారియర్ | 9440795000 |
| జేసీ | సంధ్యారాణి | 9492422444 |
| ఐటీడీఏ పీవో | కృష్ణ ఆదిత్య | 9490957007 |
| జడ్పీ సీఈవో | జితేందర్‌రెడ్డి | 9849900031 |
| డీఆర్‌వో | నటరాజ్ | 9491053566 |
| ఆర్డీవో | సూర్యనారాయణ | 9491053611 |
| ఉట్నూర్ ఆర్డీవో | వినోద్‌కుమార్ | 9491053633 |
| ఆత్మ పీడీ | మంగీలాల్ | 7288894026 |
| ఎఫ్‌డీవో | చంద్రశేఖర్ | 7337552400 |
| విద్య డీడీ ఇన్‌చార్జి | ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి | 9849909219 |
| డీఏవో(అగ్రికల్చర్) | ఆశాకుమారి | 7288894000 |
| పశు సంవర్థక శాఖ | ఎ. సురేష్ | 7337396420 |
| ఎండోన్మెంట్ | విజయరామారావ్ | 9491000691 |
| డీఎస్‌వో | సుదర్శన్ | 8008301411 |
| ఆరోగ్యశ్రీ | పవన్ | 8333815931 |
| జిల్లా బీసీ వెల్ఫేర్ | జి. ఆశన్న | 7396776931 |
| డీసీవో(కోఆపరేటివ్) | మోహన్ | 9100115638 |
| జిల్లా ఉపాధి కల్పన | కిరణ్‌కుమార్ | 8886882109 |
| మత్స్యశాఖ | విజయ్ కుమార్ | 8008873005 |
| జలవనరుల శాఖ | రమేష్ | 7032982029 |
| డీఎంహెచ్‌వో | రాజీవ్‌రాజ్ | 9849902841 |
| డీఎండబ్ల్యూవో | కృష్ణవేణి | 9849901137 |
| డీపీవో పంచాయతీ | బాలు | 9676959001 |
| జిల్లా పంచాయతీరాజ్ | ఐ.రమేష్ | 9866257300 |
| ఎక్సైజ్ | కిషన్ | 9440902709 |
| డీపీఆర్‌వో | ఎన్. భీమ్‌కుమార్ | 9949351663 |
| జిల్లా రిజిస్ట్రార్ ఇన్‌చార్జి | రవీందర్‌రెడ్డి | 7093920214 |
| డీటీసీ | పుప్పాల శ్రీనివాస్ | 9849608569 |
| జిల్లా ఖజానా శాఖ | నాగరాజు | 9848778495 |
| జిల్లా అగ్నిమాపక శాఖ | శ్రీధర్ | 9949991090 |
| డీఆర్‌డీవో | రాథోడ్ రాజేశ్వర్ | 9490100202 |
| డీఈవో | డా.రవీందర్‌రెడ్డి | 9849909119 |
| ఫుడ్ ఇన్స్‌పెక్టర్ | ప్రవీణ్‌కుమార్ | 9100104937 |
| ఫారెస్ట్ డీఎఫ్‌వో | ప్రభాకర్ | 9440810098 |
| జీఎం, డీఐసీ, ఇండస్ట్రీస్ | రామకృష్ణ నాయక్ | 9640909837 |
| హార్టికల్చర్ | వెంకటేశ్వర్లు | 8374449889 |
| ఇరిగేషన్ | సుశీల్‌కుమార్ | 9912700146 |
| లేబర్ డీసీవో | రాంగోపాల్ | 9492555234 |
| ఎల్‌డీఎం | ఆర్‌బీఎస్‌కే ప్రసాద్ | 9491383597 |
| మార్క్‌ఫెడ్ డీఎం | పుల్లయ్య | 7680948071 |
| మైన్స్ ఏడీ | రవిశంకర్ | 9989911736 |
| సీపీవో | రాజు | 9704956496 |
| రిమ్స్ డైరెక్టర్ | విజయసారథిని | 9849600591 |
| ఆర్టీసీ ఆర్‌ఎం | బి. రవీందర్ | 9959226002 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జి | వెంకటేశ్వర్లు | 9100122216 |
| ఎస్‌ఈ డెవలప్‌మెంట్ | ప్రవీణ్ | 9494946427 |
| ఎస్‌ఈ కార్పొరేషన్ ఈడీ | శంకర్ | 7032312008 |
| ఐసీడీఎస్ పీడీ | మిల్కా | 9440814455 |
| ఎస్‌ఈ ట్రాన్స్‌కో | ఉత్తం జాడే | 9440814884 |
| స్టెప్ సీఈవో | వెంకటేశ్వర్లు | 9849913061 |
| జిల్లా జైలర్ | శ్రీనివాస్ | 9494632359 |

## బాసర ఆలయ సమాచారం





● దేవస్థాన ఫోన్ నెంబరు :

| | |
|---|---|
| కార్యాలయం | : 08752-255550 |
| గదుల విచారణ కేంద్రం | : 08752-255503 |
| పోలీసు స్టేషన్ | : 08752-255120 |
| రిసెప్షన్ | : 08752-255504 |

◆ పూజల వివరాలు :

◆ అభిషేకం : ఉదయం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు టికెట్ ధర రూ. 500

● ఒక టికెట్‌పై ఒక కుటుంబ సభ్యులకు అనుమతి

● సాంప్రదాయ దుస్తులు మాత్రమే ధరించాల్సి ఉంటుంది.

◆ అక్షర శ్రీకార పూజ : ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆలయంలో రెండు మండపాల్లో జరుగును. ప్రధాన ఆలయం ఎదురుగా ఉన్న మండపంలో రూ. 1000ల టికెట్‌తో, ఆలయం వెలుపల ఉన్న మండపంలో రూ. 150 టికెట్‌తో అక్షర శ్రీకార పూజలు జరిపించుకోవచ్చు.

ఒక్కో టికెట్‌పై ఒక కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రవేశం ఉంటుంది. అదనపు సభ్యులకు అదనపు టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది.

◆ **సాధారణ దర్శనం :** ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. ప్రత్యేక దర్శన టికెట్లతో త్వరగా దర్శనం చేసుకునే సౌకర్యం కలదు.

◆ **ఇతర పూజలు :** ప్రతీ శుక్రవారం సరస్వతీ అమ్మవారికి పల్లకీ సేవా కార్యక్రమం ఉంటుంది. రాత్రి 7.30 గంటలకు అమ్మవారి హారతి సమయంలో సరస్వతి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగిస్తారు. భక్తులు టికెట్ తీసుకొని కార్యక్రమంలో పాల్గొనవచ్చు. అలాగే గంగాహారతి పూజ, గోదావరికి నిత్య హారతి పూజ కూడా ఉంటుంది.

◆ **వసతి వివరాలు :** దేవస్థానం ఆధ్వర్యంలో ఏసీ, నాన్ ఏసీ గదులు అందుబాటులో కలవు.

## నిర్మల్ జిల్లా అధికారులు

| | | |
|---|---|---|
| సబ్ రిజిస్ట్రార్ | ఫణీందర్ దస్తూరి | 9440915088 |
| పంచాయతీరాజ్ | ఈఈ | 9441279737 |
| మధుసూదన్‌రావు | (క్వాలిటీ కంట్రోల్) | |
| జిల్లా పశువైద్యాధికారి | గజ్జారాం | 7337396421 |
| జిల్లా వైద్యాధికారి | జలపతి నాయక్ | 9849902481 |
| జిల్లా మత్స్యశాఖ ఏడీ | దేవేందర్ | 9440814754 |
| జిల్లా అటవీశాఖ | దామోదర్‌రెడ్డి | 9440810101 |
| నీటి పారుదలశాఖ | ఈఈరమేష్ | 9177305793 |
| చీఫ్‌ప్లానింగ్ అధికారి | కె. రాజనర్సు | 9849909800 |
| జిల్లా సహకార | సూర్య చందర్‌రావు | 9100115642 |
| జిల్లా భూగర్భ | శ్రీనివాస్‌రావు | 7032982028 |
| జిల్లా వ్యవసాయశాఖ | అమరేష్ కుమార్ | 7288894014 |
| జిల్లా పంచాయతీ | శ్రీనివాస్ | 7036667536 |
| డిప్యూటీ ఈఈ | సంతోష్ | 7036661070 |
| రోడ్లు భవనాలు | శ్రీనివాస్‌రావు | 9440818091 |
| జిల్లా పౌర సంబంధాలు | శ్రీకాంత్‌రెడ్డి | 8008315707 |
| భూములు, కొలతలు | దశరథ్ | 9542735995 |
| జిల్లా సాంఘికసంక్షేమ | విజయలక్ష్మీ | 9849806910 |
| జిల్లా మార్కెటింగ్ | శ్రీనివాస్ | 7330733147 |
| జిల్లా ఆడిట్ | సుదర్శన్ బాబు | 9705341842 |
| ఆర్టీసీ డీయం | సతీశ్ చంద్రశేఖర్‌రెడి | 9959226003 |
| జిల్లా ఉద్యానవన | నర్సయ్య | 8374449481 |
| జిల్లా ఎక్సైజ్ | నాగేందర్‌రెడ్డి | 9573261256 |
| రాష్ట్ర వక్ఫ్‌బోర్డు | అమీర్ హైమద్ | 9391120163 |
| గనులు భూగర్భ | రవి శంకర్ | 9989911736 |
| ఎస్సీ గ్రామీణ | మూర్తి | 9100122223 |
| నీటిపారుదలజిల్లా గ్రామీణ | దేవేందర్‌రెడ్డి | 9100120495 |
| నీటిపారుదల మిషన్‌భగీరథ ఈఈ | కృష్ణారెడ్డి | 9100122253 |
| మైనార్టీ అధికారి | సోమేశ్వర్ | 7993357095 |
| ఎస్సీ కార్పొరేషన్ ఈడీ | మాణిక్‌రావు | 9441604994 |
| జిల్లా విద్యాధికారి | ప్రణీత | 7337070687 |
| జిల్లా గిరిజనఅభివృద్ధి | జనార్దన్ | 9400203745 |
| జిల్లా పరిశ్రమ | నర్సింహరెడి | 9866215551 |
| జిల్లా కార్మిక | ముత్యంరెడ్డి | 9492555239 |
| జాతీయ రహదారి | మీర్ హైమద్ ఆలీ | 8008987999 |
| విద్యుత్ ఎస్‌ఈ | ఉత్తం జాదవ్ | 7901093952 |
| జిల్లా సమాచార | అబ్దుల్ కలీం | 9849351660 |
| బీసీ వెల్ఫేర్ | విజయ్ కుమార్ | 7732042111 |
| ఇంటర్మీడియట్ బోర్డు | దస్రూ నాయక్ | 7997994358 |
| జిల్లా పబ్లిక్‌హెల్ | గంగాధర్ | 9849906339 |
| ఎస్సీ అభివృద్ధిశాఖ | బాల సురేందర్ | 8886999834 |
| జిల్లా మార్క్‌ఫెడ్ శాఖ | కోటేశ్వర్‌రావు | 7288894027 |
| పీఆర్ ఈఈ | సుదర్శన్‌రావు | 9848843057 |

## అడెల్లి పోచమ్మ ఆలయ సమాచారం



### ఆలయ పూజ సమాచారం

- ఉదయం 5 గంటలకు అభిషేకం, పట్టు వస్త్ర అలంకరణ.
- ఉదయం 8 గంటలకు నైవేద్యం సమర్పణ.
- ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆలయం తెరచి ఉండును.
- ఈ అడెల్లి మహా పోచమ్మ ఆలయం నిర్మల్ నుండి 22 కిలో మీటర్లు ఉంటుంది.
- దేవాలయానికి నిర్మల్, భైంసా డిపోల నుండి ప్రతి ఆదివారం బస్సులు రాకపోకలు సాగుతాయి.
- రంగు రవికిషన్ గౌడ్, ఆలయ ఈవో, 9866222864
- సోనీ రికార్డ్ అసిస్టెంట్, అద్దె గదులు కిరాయికి, 9908159443
- శ్రీనివాస్ ఆలయ పూజారి, 9908215955
- ఆలయ అద్దె గదులు 29, అద్దే గదుల కిరాయి ఒక్కొక్క గదికి రూ. 1000



## ఆదిలాబాద్ నుంచి రైళ్ల రాకపోకలు..



### ఆదిలాబాద్‌కు రానున్న రైళ్లు..

- కృష్ణాఎక్స్‌ప్రెస్ తిరుపతి-ఆదిలాబాద్ ప్రతిరోజూ ఉదయం 6.15 గంటలకు
- పూర్ణ-పాట్నా ప్రతీ శుక్రవారం రాత్రి 10.35 గంటలకు
- ముంబాయి-నాగ్‌పూర్ ప్రతి రోజూ ఉదయం 9.55 గంటలకు
- పర్లివైజ్యనాథ్-ఆదిలాబాద్ ప్రతి రోజూ మధ్యాహ్నం 12.45గంటలకు
- నాందేడ్-ఆదిలాబాద్ రాత్రి 10 గంటలకు
- పాట్నా-పూర్ణ ప్రతీ మంగళవారం రాత్రి 2.20గంటలకు
- కోలాపూర్-నాగ్‌పూర్ ప్రతీ శనివారం వేకువజామున 2గంటలకు
- నాగ్‌పూర్-కోలాపూర్ ప్రతీ మంగళవారం రాత్రి 11గంటలకు

### ఆదిలాబాద్ నుంచి వెళ్లనున్న రైళ్లు..

- కృష్ణాఎక్స్‌ప్రెస్ ఆదిలాబాద్-తిరుపతి ప్రతిరోజూ రాత్రి 9.00 గంటలకు
- నాగ్‌పూర్-ముంబాయి మధ్యాహ్నం 1.20 గంటలకు
- ఆదిలాబాద్-పర్లి వైజ్యనాథ్ ప్రతి రోజూ ఉదయం 4 గంటలకు
- ఆదిలాబాద్-పూర్ణ ప్రతి రోజూ మధ్యాహ్నం 3.15 గంటలకు

## ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు

| | | | |
|---|---|---|---|
| డి.పుల్లయ్య | ఏడీఏ | ఆదిలాబాద్ | 7288894010 |
| ఎల్. సాగరిక | ఏడీఏ | ఇచ్చోడ | 7288894011 |
| ఇ.సురేఖ | ఏడీఏ | బోథ్ | 7288894012 |
| బి.రమేష్‌కుమార్ | ఏఓ | ఆదిలాబాద్ అర్బన్ | 7288894030 |
| ఎండీ. అషరఫ్ అహ్మద్ | ఏఓ | ఆదిలాబాద్ రూరల్ | 7288894028 |
| ఎండీ అషరఫ్ అహ్మద్ | ఏఓ | మావల | 7288894028 |
| ఎ. వివేక్ | ఏఓ | జైనథ్ | 7288894029 |
| బి రమేష్‌కుమార్ | ఏఓ | బేల | 7288894030 |
| జి.రమేష్ | ఏఓ | నార్నూర్ | 7288894078 |
| జె.దివ్య | ఏఓ | గాదిగూడ | 9492449760 |
| ఎల్.సాగరిక | ఏఓ | ఇచ్చోడ | 7288894031 |
| భాస్కర్ | ఏఓ | సిరికొండ | 9676587072 |
| ఎల్. సాగరిక | ఏఓ | గుడిహత్నూర్ | 7288894031 |
| ఎ. రవీందర్ | ఏఓ | తాంసి | 7288894033 |
| కె. అరుణ | ఏఓ | తలమడుగు | 7288894034 |
| జి. గణేష్ | ఏఓ | ఉట్నూర్ | 7288894052 |
| జె. కైలాస్ | ఏఓ | ఇంద్రవెల్లి | 7288894053 |
| డి. భాస్కర్ | ఏఓ | బోథ్ | 7288894035 |
| ఎం.ప్రమోద్‌రెడ్డి | ఏఓ | బజార్‌హత్నూర్ | 7288894036 |
| మహేందర్ | ఏఓ | నేరడిగొండ | 728889403 |

## విద్యుత్ శాఖ అధికారుల నెంబర్లు

| | |
|---|---|
| విద్యుత్ శాఖ ఎస్‌ఈ | - 9440811670 |
| నార్త్ ఆదిలాబాద్ ఏఈ | - 9440811694 |
| సౌత్ ఆదిలాబాద్ ఏఈ | - 9440811695 |
| ఆదిలాబాద్ టూ టౌన్ ఏఈ | - 9490614551 |
| ఆదిలాబాద్ రూరల్ ఏఈ | - 9440811698 |
| మావల ఏఈ | - 8331017767 |

## ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు

| | |
|---|---|
| ఆదిలాబాద్ | 9989518977 |
| జైనథ్ | 9440704874 |
| తలమడుగు | 9490740046 |
| బజార్‌హత్నూర్ | 9441908589 |
| బోథ్ | 9441611847 |
| కౌఠ(బి) | 9440721080 |
| ఇంద్రవెల్లి | 9652674367 |
| ఉట్నూర్ | 9441032268 |
| ఇచ్చోడ | 9494323911 |
| **కళాశాల వసతి గృహాలు..** | |
| ఆదిలాబాద్ (బాలికలు) | 9963160602 |
| ఇచ్చోడ (బాలికలు) | 9985460552 |
| ఉట్నూర్ (బాలికలు) | 9963219714 |
| ఆదిలాబాద్ (బాలురు) | 9989518977 |
| ఇచ్చోడ | 9989518977 |

## ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎరువుల దుకాణాలు

| | |
|---|---|
| అర్గుల్ వార్ అగ్రో ఏజెన్సీ | 08732-223729 |
| శ్రీనివాస ఫర్టిలైజర్స్ | 08732-226833 |
| గాయత్రీ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ | 08732-230898 |
| జేకే సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ | 9490409438 |
| పడిగెల్ వార్ అగ్రోల్ ఏజెన్సీ అండ్ ఫర్టిలైజర్స్ | 08732-226597 |
| మురళీకృష్ణ ఏజెన్సీస్ | 9848777767 |
| చైతన్య ఏజెన్సీస్ | 08732-231234 |
| అర్గుల్‌వార్ ఏజెన్సీస్ | 08732-223729 |
| వాసవీ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ | 08732-236274 |
| శ్రీసాయి సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ | 9440739618 |
| శ్రీగణేష్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ | 9247269789 |
| మనగ్రోమోర్ | 08732-231703 |

## సారంగపూర్ మండల అధికారుల నెంబర్లు

| | | |
|---|---|---|
| తహసీల్దార్ | శ్రీదేవి | 9491053526 |
| ఎంపీడీవో | లక్ష్మీకాంతరావు | 99089344883 |
| ఎస్సై | చంద్రమోహన్ | 8712659516 |
| ఏవో | రాజశేఖర్‌రెడ్డి | 7288894039 |
| ఎంపీవో | తిరుపతి రెడ్డి | 9948111574 |
| విద్యుత్ ఏఈ | సాయికిరణ్ | 9440811705 |
| పంచాయతీ రాజ్ ఏఈ | శరత్ | 9346966772 |
| ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ | ప్రకాష్ | 9701507341 |
| ఏపీఎం | మాధురి | 9177202566 |
| మార్కెట్ కమిటీ సెక్రటరీ | మాధవ్ | 9866828408 |
| ఏపీవో | లక్ష్మారెడ్డి | 9281486225 |
| ఎంఈవో | మధుసూదన్ | 9492969291 |

## ఇతర అధికారుల నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఫైర్ అధికారి | - 8712699139 |
| ఆదిలాబాద్‌ఫైర్ స్టేషన్ | - 8712699212 |
| ఉట్నూర్ ఫైర్ స్టేషన్ | - 8712699216 |
| ఇచ్చోడ ఫైర్ స్టేషన్ | - 8712699214 |
| డీఆర్డీఏ పీడీ | - 9281479001 |
| మున్సిపల్ కమిషనర్ | - 9849905885 |
| మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ | - 8919696007 |
| ఆర్టీసీ రీజినల్ మేనేజర్ | - 9959225996 |
| ఆదిలాబాద్ డిపో మేనేజర్ | - 7382839924 |
| జిల్లా విద్యాశాఖాధికారి | - 7995087613 |
| జిల్లా పంచాయతీ అధికారి | - 8106517561 |
| ఆర్డీఓ ఆదిలాబాద్ | - 9491053611 |
| ఆదిలాబాద్ డీఎస్పీ | - 8712659914 |
| మత్స్యశాఖ అధికారి | - 9494319715 |
| జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి | - 8712658771 |
| సఖీ కేంద్రం | - 7780384268 |
| జిల్లా మార్కెటింగ్ అధికారి | - 7330733147 |

## 'రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వం'

నేరడిగొండ, మే16:వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమేబోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా, రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా ప్రెస్‌నోట్ విడుదల చేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మాట్లాడుతూ భేషరతుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వరి ధాన్యం మద్దతు ధర పై రూ.500 బోనస్ చెల్లించి అన్ని రకాల వడ్లను కొనాలని డిమాండ్ చేశారు. రైతులు ఎవరు అధైర్యపడొద్దు మీ పక్షాన బీఆర్‌ఎస్ పార్టీ ఉంటుందన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా మీరు ఎక్కడికి పిలిచినా రావడానికి మా పార్టీ యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు నేను ఎళ్లవేళలా అందుబాటులో ఉంటాను అని అన్నారు. బోథ్ నియోజక వర్గంలో వివిధ వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఉన్న తడిసిన జోన్నలను ప్రభుత్వం తొరగా కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందించాలన్నారు.

## షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

ఆదిలాబాద్ అర్బన్, మే 16: షీ టీం విధులు, సైబర్ క్రైమ్ పైన పట్టణం లోని ఓసియన్ కంప్యూటర్‌లో కంప్యూటర్ నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు షీ టీం సభ్యులు అవగాహన కల్పించారు. ఎవరైనా పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన లేదా వాళ్లతో ఫోటోలు దిగి మోసం చేసిన, ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన, బ్లాక్ మెయిల్ చేసి ఇబ్బందులకు గురి చేసినట్లయితే షీటీంను సంప్రదించాలన్నారు. బాధితులు 8712659953కి కాల్ చేయాలని మీ పేరు, వివరాలుగోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా డబ్బు రూపకంగా నష్టపోయిన వెంటనే సైబర్‌క్రైమ్ నెంబర్ 1930కి కాల్ చేయాలని సూచించారు. మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు ఎక్కడైనా జరిగినట్లయితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా 100కు కాల్ చేయాలని తెలిపారు.ఇందులో షీటీం బృందం ఇన్‌చార్జీ బి.సుశీల, సత్య మోహన్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్‌అర్బన్,మే16:ఈ నెల ఆదిలాబాద్ మండలంలోని 11 కేవీ శాంతినగర్ ఫిడర్‌లలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆదిలబాద్‌టౌన్ 3 ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ మండలంలోని శాంతినగర్ ఏరియాలో విద్యుత్ అంతరాయం ఉంటుందని,ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. భుక్తాపూర్ సబ్‌స్టేషన్‌లోని టౌన్ 3 ఫిడర్ మెంటనెన్స్ కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా నిలిపివేస్తామని, ఏఈ/ఓపీ/ఏడీబీ నార్త్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని భుక్తాపూర్, భాగ్యనగర్, వడ్డెరకా లనీ, క్రాంతినగర్, హమాలీవాడ, తాటిగూడ, మహాలక్ష్మీవాడ, చిల్కూరి లక్ష్మినగర్, జైజవాన్ నగర్ ఏరియాలలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

# అవసరమైన విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచాలి

• విత్తన కంపెనీలు, ఎరువుల డీలర్లతో సమావేశంలో కలెక్టర్ రాజార్షిషా



మాట్లాడుతున్న కలెక్టర్ రాజార్షిషా



పాల్గొన్న అధికారులు, డీలర్లు

ఆదిలాబాద్ అర్బన్, మే16: విత్తన కంపెనీల, ఎరువుల డీలర్లు వచ్చే వానకాలం 2024 సాగుకు సన్నద్దం కావాలని, సీజనల్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ రాజార్షిషా తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన, ఎరువుల డీలర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో విత్తన కంపెనీలు, ఎరువుల డీలర్లువచ్చే వానకాలం సాగుకు సన్నద్ధం కావాలన్నారు. డీలర్లు షాపుకు సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని, విత్తనాలు, ఎరువులు షాపులో ఉన్న స్టాక్‌ను రోజు వారీగా నమోదు చేసి వీటికి సంబంధించిన బిల్‌బుక్, రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు, గడువు ముగిసిన విత్తనాలు,ఎరువులు అమ్మరాదని, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా విత్తనాలు, ఎరువుల కొరత ఉండకుండా జిల్లాకు సరిపడ విత్తనాలను, ఎరువులను అదుబాటులో ఉంచాలని ఆదేశించారు. నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రెండురోజుల్లో విత్తనాలు ఎరువుల పూర్తి యాక్షన్ ప్లాన్‌తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీకలెక్టర్ అభిజ్ఞన్, వ్యవసాయశాఖఅధికారి పుల్లయ్య, ఏడీలు, తదితరులున్నారు.

# ప్రకృతి పరిహాసం.. అన్నదాత అయోమయం

● అకాల వర్షాలతో ధాన్యపు రైతుల పాట్లు ● తడిసిన వడ్లకు మొలకలు



వడ్లకు వచ్చిన మొలకలు



ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

భైంసా, మే 16 : డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల రైతులు ఆకాల వర్షాలతో కష్టనష్టాల పాలవుతున్నారు. ప్రధానంగా ఇక్కడి ప్రాంతంలో కురుస్తున్న అకాల వర్షాలతో కల్లాల్లోని వరి ధాన్యం నిల్వలు తడిసిపోతున్నాయి. తడిసిన ధాన్యం ఆరడానికి వీలు లేకుండా పోతోంది. ఈ కారణంగా తడిసిన ధాన్యానికి మొలకలు వస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోళ్లు సకాలంలో జరుగక సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నదాతలు వాపోతున్నారు. దినం వేళల్లో ధాన్యం అరబెట్టుకోవడానికి అనుకూలమైన వాతవరణం ఏర్పడటంతో ఆయా ప్రాంతాల్లోని రైతులు టార్పలిన్ కవర్ల రక్షణలోనున్న ధాన్యపు కుప్పలను వేరుచేసి అరబెట్టే చర్యలను చేపడుతున్నారు. సాయంత్రం వేళలో ఈదురు గాలుల జోరు, అకాల వర్షాల బెడదతో అరబెట్టిన ధాన్యపు కుప్పలను సంచులలో నింపుతూ టార్పలిన్ల కవర్లను రక్షణగా కప్పుతున్నారు. అయితే వర్షాల జోరు, నీటి ప్రవహంతో ధాన్యపు నిల్వలు తడిసిపోతున్నాయి. ఇలా రోజుల తడుస్తున్న ధాన్యానికి మొలకలు వస్తుండటంతో రైతన్న ఆందోళన చెందుతున్నారు.


## రెండు ఐచర్ వ్యాన్లు ఢీ.. నలుగురికి తీవ్ర గాయాలు

భైంసా రూరల్, మే 16 : మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలో రెండు ఐచర్ వ్యాన్లు ఢీకొని నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా నుండి నిర్మల్ వైపు మధ్య లోడుతో వెళ్తున్న ఐచర్ వెహికల్ నిర్మల్ నుండి భైంసాకు వస్తున్న ఐచర్ వెహికల్ ఎదురెదురుగా ఢీకొని బోల్తా పడ్డాయి. ఈ ఘటనలో వంశీ, సందీప్, శంకర్, దీక్షిత్‌కు తీవ్ర గాయాలు కాగా క్షతగ్రాతులను భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. దండేకర్ శంకర్ పిటిషన్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## నర్సాపూర్ (జి)లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నర్సాపూర్(జి), మే 16 : మండల కేంద్రంలో అనుమతులు లేకుండా సుద్దవాగు నుండి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ( టీఎస్18బీ 2435 ) ను పట్టుకొని ఐదువేల జరిమానా విదించినట్లు తహసీల్దార్ సోమ శ్రీనివాస్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి



గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.8 । కనిష్ఠం 26.6

ఆదిలాబాద్

జిల్లా వార్తలు

5

శుక్రవారం 17 మే 2024


### మార్కెట్ యార్డులో తూకం కాంటాలను పెంచాలి

బోథ్, మే16: జొన్నపంటను తూకం వేసేందుకు మరో రెండు కాంటాలను పెంచాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కేవలం 3 కాంటాలు మాత్రమే ఉన్నాయని, ఫలితంగా తూకంలో జాప్యం జరుగుతుందని, అకాల వర్షాలతో పంటను సకాలంలో తూకం వేయకపోవడం వల్ల పంట తడిసిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ అధికారులు వెంటనే స్పందించి తూకం కాంటాల సంఖ్య పెంచాలని కోరుతున్నారు.



• కంది శ్రీనివాస్‌రెడ్డిపై ఫిర్యాదు చేస్తున్న గండ్రత్‌సుజాత మద్దతుదారులు

» బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య ముదురుతున్న వివాదం » పోటాపోటీగా పోలీసులకు పరస్పర ఫిర్యాదులు
» రాజకీయ వివాదాలకు దూరంగా బీఆర్ఎస్ » లోక్‌సభ ఎన్నికలు ముగిసినా చల్లారని పొలిటికల్ హీట్



# రాజకీయ దుమారం!



• ఆదిలాబాద్ ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగిన కాంగ్రెస్ నేత కంది మౌనారెడ్డి (ఫైల్)

ఆదిలాబాద్, మే16 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు ముగిసిన జిల్లాలో రాజకీయ వేడి ఇంకా చల్లారనే లేదు. ప్రధానపార్టీల మధ్య వివాదాలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. కమలం, కాంగ్రెస్ పార్టీల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఒకరి పై ఒకరు తీవ్రవిమర్శలు చేసుకోవడం సాధారణమే. కాని ఎన్నికలు ముగిసిన తర్వాత అదే స్థాయిలో నేతలు విమర్శలకు దిగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ రోజు ఇరుపార్టీల మధ్య తలెత్తిన వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఆందోళనలకు దిగడం కనిపిస్తుంది. అయితే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీల మధ్య జరుగుతున్న వివాదాన్ని బీఆర్ఎస్ ఆసక్తిగా గమనిస్తూ వస్తోంది. సోషల్‌మీడియా వేదికగా ఇరుపార్టీల నేతలు తీవ్ర విమర్శలు చేసుకోవడం వివాదాలకు అసలు కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల తర్వాత అభివృద్ధి, ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించాల్సిన ఇరుపార్టీలు ఆదిపత్యం కోసం ఆరాట పడుతున్నాయన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో రాజకీయ వాతావరణం ప్రశాంతంగా ఉన్నా ఆదిలాబాద్ నియోజకవర్గంలో మాత్రం పొలిటికల్ హీట్ కన్పిస్తోంది.

#### వ్యూహాలకు పదును..

ప్రస్తుతం ఎలాంటి ఎన్నికలు లేకపోయినా నేతలంతా వ్యూహాలకు పదును పెడుతూ నిత్యం ప్రజల్లో ఉండే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోందన్న టాక్ విన్పిస్తోంది. బీజేపీ నేతలతో కుమ్మకై గండ్రత్‌సుజాత, సంజీవ్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేశారన్న కంది ఆరోపణలు వెనుక అసలు అంతర్యమేమిటన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ఇప్పటికే ఈ ఇద్దరు నేతలను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సస్పెండ్ చేసి పక్కన పెట్టింది. అయిన వారిపై కంది శ్రీనివాస్‌రెడ్డి పదేపదే ఎదురుదాడి చేయడం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. తెరవెనుక బీజేపీ మద్దతుగా నిలుస్తుందన్న అనుమానాలతోనే కాంగ్రెస్ విమర్శలకు మరింత పదునుపెట్టినట్లు తెలుస్తోంది. నేతలు ఒకరిపై ఒకరు వ్యక్తిగత ఆరోపణలకు దిగుతూ రాజకీయాలను హీటెక్కిస్తున్నారు. 'నువ్వెంత అంటే నువ్వెంతా' అంటూ వాగ్వాదానికి దిగుతున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా రాజకీయం చేస్తూ పొలిటికల్ ఇమేజ్‌ను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలు ముగిసిన ఆదిలాబాద్ నియోజక వర్గంలో మాత్రం పొలిటికల్ హీట్ తగ్గినట్లు కనిపించడం లేదు.

#### పోలీసులపై ఒత్తిళ్లు

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తలెత్తిన వివాదాలతో ఇరుపార్టీల నేతలు పోటాపోటీగా పోలీసులకు ఫిర్యాదులు చేసుకుంటు పై చేయి సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయ పరమైన కక్షలతో కేసులు నమోదు చేయించేందుకు పోలీసుల పై ఇరుపార్టీల నేతలు ఒత్తిళ్లు చేస్తున్నారు. అవసరమైతే రాష్ట్ర స్థాయి నేతలతో పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్‌లు చేయిస్తూ పంతం నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. పోలింగ్ రోజు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్, కాంగ్రెస్ నేతల మధ్య తలెత్తిన వివాదం ఇంకా సద్దుమనిగినట్లే కనిపించడం లేదు. తాజాగా కాంగ్రెస్ నేతలే తనపై హత్యాయత్నం చేయించేందుకు ప్లాన్ చేశారని ఆరోపిస్తూ బీజేపీ నేత క్రాంతి పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పోలీసులు నలుగురు యువకులపై కేసు నమోదు చేశారు. అలాగే కంది శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత గండ్రత్‌సుజాతపై తీవ్ర విమర్శలు చేయడం వివాదస్పదంగా మారింది. దీంతో ఆమె అనుచరులు, మద్దతుదారులు సొంత సామాజిక వర్గం నేతలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బీజేపీ నేతలతో కుమ్మకై కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేశారన్న ఆరోపణలతో గండ్రత్‌సుజాత, సంజీవ్‌రెడ్డిల చిత్రపటాలను దహనం చేయడం రాజకీయవివాదానికి మరింత కారణమవుతోంది. జిల్లాకేంద్రంలో పొలిటికల్ హీట్ పెరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వివాదాస్పద నేతల కదలికలపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు.



• ఎమ్మెల్యే పాయలశంకర్, గండ్రత్, సంజీవ్‌రెడ్డిల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు (ఫైల్)

#### సైలెంటైన బీఆర్ఎస్..

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ నేతలు పూర్తిగా సైలెంటై పోయారు. ఇన్నాళ్లు బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యనే పోటాపోటీ అన్నట్లుగా ఉండేది. ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీల మధ్య పొలిటికల్ వార్ కొనసాగుతుంది. ఎన్నికలకు ఒక రోజు ముందు మాజీ మంత్రి జోగురామన్న పాన్ గ్యాంగ్ హల్‌చల్ అంటూ వివాదస్పద వ్యాఖ్యలతో రాజకీయాలను తమవైపు తిప్పుకునే ప్లాన్ చేసిన పెద్దగా ప్రభావం కనిపించ లేదు. అసలు పాన్ గ్యాంగ్ అంటే ఎవరన్నదే చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల తర్వాత పార్టీ ఆదేశాలతో రైతుల సమస్యల పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నేరవేర్చాలంటూ ఆందోళనకు దిగారు. జిల్లా రాజకీయాల జోలికి వెళ్లకుండానే రైతు సమస్యలే ప్రధాన ఏజెండాగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తునట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో డీలాపడిపోయిన పార్టీకి ఊపునిచ్చేందుకు మాజీ మంత్రి జోగు రామన్న ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజల మద్దతును కూడగట్టేందుకు నిత్యం ప్రజల్లో ఉంటూ పలు రకాల సమస్యలపై పోరాటం చేస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తలెత్తిన వివాదంలో తలదూర్చకుండా బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.

---

## సంక్షిప్త సమాచారం



తాంద్రలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

### దోమల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉట్నూర్, మే16: పగలు కుట్టే డెంగ్యూ దోమల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తాంద్రలో షాంపూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన డెంగ్యూ దినోత్సవ ర్యాలీలో ఆయన ఆపల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. డెంగ్యూ దోమలు పగలు కుడతాయని, ఇది కుట్టినట్లయితే రక్తహీనతకు గురవుతారన్నారు. కార్యక్రమంలో షాంపు పీహెచ్‌సీ డాక్టర్ రాథోడ్ సందీప్‌కుమార్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ రాథోడ్‌గోకుల్, పంచాయతీ సెక్రటరీ ప్రతాప్‌సింగ్, సూపర్‌వైజర్లు, తదితరులున్నారు.

### ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలి

ఉట్నూర్, మే16: పదో తరగతి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థలో (ఐటీఐ)లో 2024 విద్యాసంవత్సరంలో చేరడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్10 వరకు ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో తమ సర్టిఫికెట్లను స్కానింగ్ చేసి ఐటీఐ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాల కోసం 9490202037లో సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు.

### నేడు మండల సర్వసభ్య సమావేశం

ఇచ్చోడ, మే16: ఇచ్చోడ మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ నిమ్మల పీత్రంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

### గాలి వానతో కూలిన చెట్టు

ఇంద్రవెల్లి, మే16: మండలంలో గురువారం సాయంత్రం కురిసిన ఈదురుగాలుల వర్షానికి ఈశ్వర్ నగర్ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై చెట్టు పడి రాకపోకలు నిలిచిపోయాయి. ట్రాక్టర్ సహాయంతో చెట్టును తొలగించి వాహనాలకు ఇబ్బంది లేకుండా చేశారు. ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

### అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి

బోథ్, మే16: అకాల వర్షాల వల్ల బోథ్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి నిబంధన లేకుండా కొనుగోలు చేసి ఆదుకోవాలని అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ బలిరాం పేర్కొన్నారు. మార్కెట్‌యార్డును సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడారు. రైతుల తరఫున మార్కెటింగ్ అధికారులతో మాట్లాడతామన్నారు. రైతులను ఆదుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డికి విన్నవించారు. కొనుగోలు చేపట్టేందుకు తోడ్పాటు నందించాలని చైర్మన్‌కు విన్నవించారు.



గుడిహత్నూర్‌లో సర్వీసు రోడ్డుపై విరిగి పడ్డ చెట్టు

## ఈదురు గాలులతో కురిసిన వర్షం

• పలుచోట్ల చెట్లు పడిన చెట్లు • తెగిపడిన విద్యుత్ తీగలు

గుడిహత్నూర్, మే16: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది. ఈదురు గాలులకు పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. మండల కేంద్రంలో సర్వీసు రోడ్డుపై చెట్టు విరిగిపడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం హైవే సిబ్బంది చెట్టును తొలగించడంతో యధావిధిగా రాకపోకలు సాగాయి. మరో వైపు పలు ఇండ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్ కాలనీలో పలు ఇళ్లపై రేకులు గాలికి ఎగిరిపోయాయి. పక్కనే ఉన్న రెండు విద్యుత్ స్తంభాలకు తగలడంతో స్తంభాలు పడిపోయాయి. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. మోస్తారు వర్షం పడటంతో వాతావరణం కొంత చల్లబడింది.



రేకులు ఎగిరిపోయిన ఇల్లు



నేలపై పడ్డ విద్యుత్ స్తంభాలు

### కంది శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వన్‌టౌన్‌లో ఫిర్యాదు

ఆదిలాబాద్‌అర్బన్, మే16: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వద్ద గండ్రత్ సుజాత, అల్లూరి సంజీవ్‌రెడ్డిలు డబ్బులు తీసుకున్నారని అసత్యఆరోపణలు చేసిన కంది శ్రీనివాస్ రెడ్డిపై చట్టరీత్యా చేసుకోవాలని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో నాయకులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సీఐ సత్యనారాయణకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫిర్యాదును అందించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి గండ్రత్‌సుజాత డబ్బులు తీసుకున్నారని ఆరోపించారని తంతోలి మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్ అన్నారు. వ్యాఖ్యలు కాదు వాటిని నిరూపించాలని డిమాండ్‌చేశారు. మహిళలను అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేసిన కంది శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తంతోలి మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, నాయకులు లక్ష్మారెడ్డి, వాసీమ్, దండుమధుకర్, ఇమ్రాన్, తుడంవినోద్, రాసాం కిష్టు, మునీర్, నహీద్ తదితరులున్నారు.

### 'సతీష్‌గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం'

బోథ్, మే16: నక్సల్స్ తూటాలకు ఎదురుపడి తన ప్రాణాన్ని త్యాగంచేసిన సతీష్‌గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని బోథ్ ఎస్సై బి.రాము పేర్కొన్నారు. గురువారం మండలంలోని మర్లపల్లిలో మావోయిస్టు తూటాకాలకు బలైన సీఆర్పీఎఫ్ జవాన్ గుడిసె సతీష్ గౌడ్, కుటుంబీకుల ఆధ్వర్యంలో వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. దేశం కోసం ప్రజల ప్రాణాలకు సైనికులు తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి పోరాడుతున్నారన్నారు. యువత దేశభక్తిని అలవర్చుకుని సంఘ విద్రోహక శక్తులకు బుద్ధి చెప్పాలన్నారు. అయితే ఎంతో మంది పోలీసులు విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తమ కుమారుని తలుచుకుంటూ వర్ధంతి సభలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి సీఆర్పీఎఫ్ క్యాంప్ ఎస్సైతో పాటు సీఆర్పీఎఫ్ జవాన్లు, కుటుంబీకులు సతీష్‌గౌడ్, సందీప్‌గౌడ్, అక్షయ గౌడ్ పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

### డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

• కలెక్టర్ రాజార్షిషా

ఆదిలాబాద్ అర్బన్, మే 16: జిల్లాలో డెంగ్యూ నివారణకు క్షేత్రస్థాయిలో పూర్తి చర్యలు తీసుకోవాలని, గత మూడేళ్లుగా వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ రాజార్షిషా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్‌రాథోడ్ జిల్లాలో 2022 నుంచి ఇప్పటివరకు నమోదైనా కేసుల వివరాలను తెలియజేశారు. పవర్ పాయింట్ ద్వారా డెంగ్యూ ప్రబలుతున్న తీరు, నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం డెంగ్యూతో పాటు వ్యాధుల నివారణకు కృషిచేస్తున్న సిబ్బందిని సత్కరించి సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజార్షిషా మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు ప్రతీ పీహెచ్‌సీ, సబ్ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలపై సమావేశాలు నిర్వహించాలన్నారు. మూడేళ్లుగా జిల్లాలో కేసుల నమోదుశాతం తగ్గుతుందని, మరణాలు ఏమీ జరుగలేదన్నారు. ఇంటి పరిశుభ్రత యజమాని బాధ్యత అయితే బయట పరిశుభ్రత అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నీరునిల్వ ఉండకూండా చూడాలని, కొబ్బరి బొండలు, టైర్లలో నీరు నిల్వ లేకుండా నిత్యం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ ప్రజ్ఞాన్ మల్వీ, జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్, మెడికల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

• డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

ఇంద్రవెల్లి: డెంగ్యూ వ్యాధి ప్రభలకుండా ప్రజలు జాగ్రత్తలను పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం వ్యాధినివారణపై ర్యాలీ నిర్వహించారు. ఏడిస్ దోమ కాటుతో డెంగ్యూ వస్తుందని, దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సందీప్, హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వర్షానికి నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి, మే16 : ఈదురుగాలులతో కూడిన వర్షాలకు నష్టపోయిన కుటుంబాలకు ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని లాల్‌టెకిడి గ్రామంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాల కారణంగా ఇండ్లపై గల కప్పులు కూలి వర్షంతో ధాన్యం, వస్తువులు తడసి ముద్దయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం లాల్‌టెకిడి గ్రామాన్ని సందర్శించి, కూలిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా మాట్లాడి నష్టపోయిన వారికి తక్షణ సహాయం అందజేయాలని సూచనలు చేశారు. కరెంట్ అధికారులతో మాట్లాడి గ్రామంలో త్వరితగతిన కరెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటానని హామీనిచ్చారు. తనవంతుగా భారీగా నష్టపోయిన కుటుంబాలకు ఆర్థికసహాయం అందజేశారు. ఎమ్మెల్యేవెంట సిరికొండ జడ్పీటీసీ రఘురామ్, నాయకులు పాండు, ముఖడే ఉత్తం, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్



ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



రోడ్డుపై దొడ్డువరిని పోసి నిరసన తెలుపుతున్న నాయకులు, రైతులు

## సన్నవరికే బోనస్ ఇస్తామనడం మోసం

• బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం
• రోడ్డుపై దొడ్డు వరిని పోసి నిరసన

ఆదిలాబాద్ అర్బన్, మే16: ఎన్నికల మెనిఫెస్టోలో వరికి రూ.500 ఇస్తామని హామీఇచ్చి ఇప్పుడు సన్నం వరికే బోనస్ ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి బాబూ జగ్జీవన్‌రాం చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. దొడ్డు వరినిరోడ్డుపై వేసి బోనస్ చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు వరికి రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మార్చి కొనుగోళ్ల సమయంలో కేవలం సన్న వరికే బోనస్‌ను ఇవ్వడం మోసం చేయడమేనని విమర్శించారు. రాష్ట్రంలో కేవలం 10శాతం సన్నం వరి పండిస్తున్నారని, మిగితా 90శాతం దొడ్డు వరిని పండిస్తున్నారని తెలిపారు. వరిలో ఎన్ని రకాలు పండిస్తున్నారో అందరికీ బోనస్ చెల్లించాలన్నారు. అలాగే వర్షాకాల పంటల కోసం విత్తనాలు, ఎరువులు అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా కింద రూ.15వేలను ఏకకాలంలో రైతులతోపాటు కౌలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. రైతులు సుభిక్షంగా ఉండాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులను మోసం చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని, అప్పటి వరకు రైతులకు అండగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్‌జనార్ధన్, ఎంపీ అభ్యర్థి ఆత్రంసక్కు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, ఆదిలాబాద్ ఎంపీపీ గండ్రత్‌రమేష్, నాయకులు రాము, సలీంపాషా, సాజిదొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

#### బోనస్ చెల్లించి పూర్తి పంటను కొనాలి

బోథ్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, రైతుభరోసా కింద రూ.15వేలతోపాటు పండించిన పంట క్వింటాకు రూ.500 బోనస్‌గా చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక శాసనసభ్యులు జాదవ్ అనిల్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ సుభాష్ చంద్రకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ మాట్లాడుతూ చేతకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100రోజులు దాటినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కార్యక్రమం రైతు సంఘం మండల అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అల్లగొండ ప్రశాంత్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ఆత్మమాజీ చైర్మన్ సుభాష్, డాక్టర్ స్వామి, మాజీ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ రమేష్, బి.లింగారెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.